# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

ఆదివారం | 14 | సెప్టెంబర్| 2025 | పేజీలు: 4






## అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** శ్రీ కొమ్మినేని ప్రతాప్ కుమార్ దంపతులు కృష్ణవేణి నగర్, పోరంకి-521137 వారు అక్షరాల ఒక లక్ష రూపాయలను శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేసి ఉన్నారు





# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి శోభ

- ఇంద్రకీలాద్రిపై శరవేగంగా ఏర్పాట్లు
- దసరా ఉత్సవాలకు సాంకేతిక దన్ను
- క్యూలైన్ల అనుసంధానంలో ఏఐ
- భక్తుల ఇబ్బందులకు చెక్
- ఇంద్రకీలాద్రిపై దసరాకు సరికొత్త క్యూలైన్లు


4 లో

- (విజయవాడ, మనంప్రత్యేక ప్రతినిధి)

మూలపాడు బూడిద డంపు నుండి

## లోడ్లు ఏత్తేస్తాం

- మంచినీరు - పీల్చే గాలి కాలుష్యం
- నిత్యం కాలుష్యం కొరల్లో జీవిస్తున్నారు
- బాధిత గ్రామాలను దత్తతు తీసుకోవాలి
- సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టాలి
- మాజీ మంత్రి జోగి రమేష్



2 లో

## ట్రైబల్ వెల్ఫేర్ పై కత్తిపీట

విద్యాశాఖ పని చేస్తున్నట్లా? నిద్రపోతున్నట్లా ?

ఆదివాసీ బిడ్డలకు అక్షరజ్ఞానం అందించలేని కూటమి

గిరిజన విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపుతుంది

ఏపీ కాంగ్రెస్ ఛీఫ్ వైఎస్ షర్మిల



4 లో

దసరా ఉత్సవాల ఏర్పాట్లు

## అత్యున్నత ప్రమాణాలతో ఉండాలి

భక్తులకు ఏమాత్రం అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు పూర్తిచేయండి

ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తిభావం ఉప్పొంగేలా..

ఆకస్మిక తనిఖీల్లో అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్



2 లో

# కృష్ణాజిల్లా ఎస్పీగా విద్యాసాగర్



**మచిలీపట్నం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా ఎస్పీల బదిలీలో భాగంగా కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు స్థానంలో నూతన ఎస్పీగా అన్నమయ్య జిల్లా నుండి వాసన విద్యాసాగర్ ను నియమించారు. ఎస్పీ విద్యాసాగర్ భీమవరంలో జన్మించారు. ఆయన హైదరాబాదులో విద్యాభ్యాసం పూర్తి చేశారు. తండ్రి రైల్వే ఇన్స్పెక్టర్ కాగా తల్లి గృహిణి. అయితే విద్యాసాగర్ సివిల్స్ లో 101 ర్యాంకు సాధించారు. ఆయన కృష్ణా జిల్లా ఎస్పీగా త్వరలో బాధ్యతలు చేపట్టనుండడంతో ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ఆశ భావంతో కృష్ణా జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌లో జగ్గయ్యపేట నుంచి ఇద్దరికీ చోటు

- **తెలుగుదేశం నేత కర్రీ శేషగిరిరావు, జనసేన నుంచి తునికి పాటి శివ లకు అవకాశం**





**జగ్గయ్యపేట సెప్టెంబర్ 13 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ కార్యవర్గంలో జగ్గయ్యపేట నుంచి ఇరువురికి చోటు లభించింది. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన స్వర్ణకార సంఘం అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ నేత కర్రీ శేషగిరిరావు (చిన్న) అలానే నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు కు చెందిన జనసేన పార్టీ నేత తునికి పార్టీ శివ లకు విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ లో స్థానం లభించింది.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ సెంట్రల్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. నేపథ్యంలో ది.13-09-2025 వ తేదిన 4వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 17 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను ఆరవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 69 మందిలో ఒక్కరికి రూ.15,000/- మిగిలిన 16 మందికి ఒక్కొక్కరికిరూ.10,000/- చొప్పున రూ.1,60,000/- మొత్తం 17 మందికి రూ.1,75,000/- జరిమానా విధించడం జరిగింది. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. తెలియజేయటం జరిగింది.

# మూలపాడు బూడిద డంపు నుండి లోడ్లు ఏత్తేస్తాం

- **మాజీ మంత్రి జోగి రమేష్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర మంత్రి గా ఉన్నాను కానీ, స్థానికంగా మైలవరం నియోజకవర్గం లో అధికారంలో లేను అంటూ శనివారం నాడు మాజీ మంత్రి జోగి రమేష్ చెప్పారు. లారీ ఓనర్స్ చేస్తున్న ఉద్యమానికి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఉద్యమం పేరుతో కొంతమందుకి తొత్తులుగా మారితే మాత్రం ప్రజలు క్షమించరని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బూడిద దోపిడీకి మిమ్మల్ని పావులుగా వాడుకుంటున్నాడని అన్నారు. మన ప్రాంత ప్రజలు నిత్యం కాలుష్యం కొరల్లో జీవిస్తున్నారని, రోగాల బారిన పడుతున్నారని అన్నారు. మంచినీరు - పీల్చే గాలి కాలుష్యం జరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎన్టీటీపీస్ యాజమాన్యం వెంటనే బాధ్యత తీసుకుని, బాధిత గ్రామాలను దత్తతు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టాలని అన్నారు. స్థానిక పవిత్ర సంగమం దగ్గర నుండి మూలపాడు, తుమ్మలపాలెం, జూపూడి, ఈలాప్రోలు, గుంటుపల్లి, కొండపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలను అభివృద్ధి బాధ్యత ఎన్టీపీఎస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలి

- **భక్తులకు ఏమాత్రం అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు పూర్తిచేయండి**
- **ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తిభావం ఉప్పొంగేలా..**
- **ఆకస్మిక తనిఖీల్లో అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్**



**విజయవాడ, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** దసరా ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని.. భక్తులకు ఏమాత్రం అసౌకర్యం కలిగినా, ఏర్పాట్లలో అలసత్వం కనిపించినా ఇంజనీరింగ్ అధికారులనే బాధ్యత అని, నిరంతర పర్యవేక్షణతో ఏర్పాట్లను పూర్తిచేసి ఉత్సవాలకు సిద్ధంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ కనకదుర్గమ్మ దేవస్థాన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 22వ తేదీన ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్.. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన తనిఖీలు దాదాపు నాలుగు గంటల పాటు కొనసాగాయి. ఇంద్రకీలాద్రి, పరిసర ప్రాంతాల్లో ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అణువణువూ పరిశీలించి కార్యనిర్వహణ అధికారి, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. క్యూలైన్లు, ప్రసాదాల తయారీ, తాగునీటి సరఫరా, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలు తదితరాలను పరిశీలించారు. తొలుత ఘాట్ రోడ్డు నుంచి ఇంద్రకీలాద్రి రాజగోపురం వరకు ఏర్పాట్లు చేసిన క్యూ లైన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఐరన్ పైపుల కారణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, పైపులకు వేసే తీగల వల్ల ఇబ్బందిలేకుండా తప్పనిసరిగా క్లాత్ చుట్టాలన్నారు. క్యూలైన్లపై వేసిన షేడ్స్ పైకి ఉండేలా చూసి.. వాటిని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో భక్తులకు అవసరమైన స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు ఏర్పాటుచేయడంతో పాటు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించుకోవడంతో పాటు నిరంతరం పర్యవేక్షించి పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు, బిస్కట్లు తదితరాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తిభావం ఉప్పొంగేలా..**

సంస్కృతీ సంప్రదాయాల ఔన్నత్యం వెల్లివిరిసేలా.. భక్తిభావం ఉప్పొంగేలా దసరా ఉత్సవాల ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఉత్సవాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయడం జరుగుతుందని.. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. భక్తుల ప్రవేశ ద్వారాలు, బయటకు వెళ్లే మార్గాలు ప్రణాళిక ప్రకారం సరైన విధంగా ఉండేలా.. ఆధ్యాత్మిక శోభతో అలంకరణ ఉండేలా కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆలయ కార్యనిర్వహణ అధికారి శీనా నాయక్, పోలీస్ అధికారులు రామకృష్ణ, దుర్గారావు, ఆలయ ఇంజనీర్లు కేవీఎస్ఆర్ కోటేశ్వరరావు, రాంబాబు, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

# క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్న కూటమి ప్రభుత్వం

- **టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్**




**విజయవాడ తూర్పు సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కీడలు యువతలో శక్తి, ఉత్సాహం నింపే సాధనమని భావించి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. శనివారం ఉదయం అశోక్ నగర్ లోని తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాణిగారితోట టైటాన్స్ టీమ్ క్రికెట్ క్రీడాకారులకు గద్దె క్రాంతి కుమార్ రూ.10 వేలు విలువ చేసే క్రికెట్ కిట్ ను ఉచితంగా అందజేశారు. గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుత క్రీడలను అన్ని స్థాయిలలో ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందడుగు వేస్తున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ విజయవంతం కావడం ఇందుకు ఉదాహరణ అన్నారు. ఈ టోర్నమెంట్లో రాష్ట్రవ్యాప్తంగా యువకులు ముందుకు వచ్చి ప్రతిభను కనబరిచారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం సమగ్ర క్రీడా విధానాన్ని అమలు చేస్తోంది. రాబోయే రోజుల్లో విజయవాడలో జరగనున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ను కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వేదిక కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రతిభ ఉన్నా ప్రోత్సాహం లేని వారు గల్లీల్లోనే ఆగిపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని, యువత ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా మైదానాలు, స్టేడియంలు ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. క్రీడల ద్వారా రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు రావడంతో పాటు క్రీడాకారులకు ఉద్యోగాలు కూడా త్వరితగతిన లభిస్తాయన్నారు. యువతలో ఆరోగ్యకరమైన శరీర దారుఢ్యం కోసం క్రీడలు ఎంతో అవసరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దండగల గణేష్, పొట్లూరి ప్రసాద్, రవీంద్ర, సోము, భార్గవ్, కె.పవన్, ధీరజ్, పందిటి వంశీ, దుర్గారావు, నాగబాబు, సాయిరాం, చక్రి, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి నాయకులు విషయాప్రచారం చేస్తున్నారు



**విజయవాడ సెంట్రల్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** సెంట్రల్ నియోజకవర్గం లోని 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట కేర్ షేర్ స్కూల్‌నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, రాష్ట్ర నాగవంస అధికార చైర్మన్ ఎరుబోతు రమణ రావు మీడియా వారితో మాట్లాడుతూ డయేరియా సమస్య తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలియగానే రాష్ట్ర ప్రభుత్వంస్పందించి తక్షణ చర్యలు చేపట్టింధి, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, కమిషనర్ ద్యాన చంద్ర ప్రజలకు అందుబాటులో వుండి అన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ బాధితుల పరిస్థితి తెలుసుకునేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ రావటం జరిగిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం దీనిపై దృష్టి సారించి, ప్రభుత్వం ఒకవైపు, అధికారులు మరోవైపు యుద్ధప్రాతిపదికన పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అహర్నిశలు శ్రమిస్తు న్నారు, వైద్య ఆరోగ్య సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది కూడాఅలుపెరుగక సేవలందిస్తున్నారు,ఇంతటితీవ్రపరిస్థితిలో కూడా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూసుకున్నవారిని మనంతప్పకఅభినందించాలి రాజకీయపార్టీలపేర్లుచెప్పిప్రజలనుతప్పుదోవపట్టించడంసరికాదు అని, కొందరువ్యక్తులు రాజకీయలాభాల కోసం ప్రజలభయాందోళనలను తమకుఅనుకూలంగామార్చుకునేప్రయత్నంచేస్తున్నారు, ఇటువంటి రాజకీయ చేష్టలను ప్రజలు గమనిస్తున్నారు వారు క్షమించరు అని, గత2024ఎన్నికల్లో ప్రజలుఇలాంటివారినితిరస్కరించారు, రాబోయేస్థానికసంస్థల ఎన్నికల్లోకూడాప్రజలు వీరినితగిన విధంగా బుద్ధిచెబుతారు అని,అందరూ కలిసవచ్చి ఈ కష్ట కాలంలోప్రజలకుసహాయం చేయాలి అని, ప్రజల ఆరోగ్యమే ఈ ప్రభుత్వం ప్రథమకర్తవ్యం, ప్రభుత్వంచేస్తున్నప్రయత్నాలకుఅందరూసహకరించాలి అని తెలియజేసారు.

# ఏసిఏ నూతన ప్రధాన కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ గ్యారీ స్టీడ్

- **విదేశి కోచ్‌ను నియమించిన తొలి అసోసియేషన్ గా ఘనత సాధించిన ఏసీఏ**



**విజయవాడ సెంట్రల్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** విజయవాడ ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ రాబోయే రంజీ క్రికెట్ సీజన్ 2025-26 కు అంతర్జాతీయ ఖ్యాతి పొందిన న్యూజిలాండ్ క్రికెట్ కోచ్ ,మాజీ క్రికెటర్ గ్యారీ స్టీడ్ ను సీనియర్ పురుషుల జట్టుకు ప్రధాన కోచ్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రాష్ట్ర స్థాయి క్రికెట్ అసోసియేషన్ విదేశి క్రికెటర్ ను కోచ్ గా నియమించడం ఇదే ప్రథమం. రాష్ట్రంలో క్రికెట్ ను ప్రోత్సహించే క్రమంలో నైపుణ్యమైన శిక్షణను అందించి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లో రాష్ట్ర క్రికెట్ ప్లేయర్స్ కు స్థానం దక్కాలన్న ధ్యేయంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఈ నియామకాన్ని చేపట్టిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల న్యూజిలాండ్ క్రికెట్ జట్టుతో తన పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం ఆయనను ఏసీఏ ప్రధాన కోచ్ గా నియమించింది.గ్యారీ స్టీడ్ వ్యూహాత్మక చతురత అన్ని ఫార్మాట్లలో అద్భుత పనితీరు ట్రాక్ రికార్డు ను కలిగి ఉన్నడని , ఆయన నాయకత్వం ఏసీఏ క్రికెట్ ప్లేయర్స్ లో పోటీతత్వాన్ని పెంచుతుందని శ్రేష్ఠత, వృత్తి నైపుణ్యం అట్టడుగు స్థాయి అభివృద్ధికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు. అలాగే ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, ఏసీఏ కార్యదర్శి సనా సతీష్ బాబు నూతన కోచ్ నియామకం తో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులు మరింత రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఏసీఏ గౌరవ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్యారీ స్టెడ్ కేవలం కోచ్ మాత్రమే కాదు - అతను సంస్కృతిని నిర్మించేవాడు. ప్రతిభ అభివృద్ధి, వ్యూహాత్మక నిర్ణయాలు, కార్యాచరణ క్రమశిక్షణలో స్థాయిని పెంచాలనే ఏసీఏ ఉద్దేశ్యాన్ని ఆయన రాక సూచిస్తుంది. ఆయనను జట్టులోకి తీసుకోవడం పట్ల ఏసీఏ చాలా సంతోషంగా ఉంది ఆయన మార్గదర్శకత్వం మా ఆటగాళ్లకు కోచ్లకు స్ఫూర్తినిస్తుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. ఏసీఏ కార్యదర్శి సనా సతీష్ బాబు మాట్లాడుతూ గ్యారీ నియామకం ఆంధ్ర క్రికెట్లో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. అతని ప్రపంచ అనుభవం మరియు విలువలు సమగ్రత, పనితీరు మరియు సమగ్రతలో పాతుకుపోయిన వారసత్వాన్ని నిర్మించాలనే ఏసీఏ దార్శనికతకు సరిగ్గా సరిపోతాయి. మేము ఆయనను మా క్రికెట్ కుటుంబానికి హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాము రాబోయే సీజన్ కోసం ఎదురు చూస్తున్నామని అన్నారు. గ్యారీ స్టీడ్ ప్రధాన కోచ్ మాట్లాడుతూ 2025-26 సీజన్లో సీనియర్ పురుషుల జట్టుకు ప్రధాన కోచ్గా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్లో చేరడం నాకు గౌరవంగా ఉంది. ఇక్కడ క్రికెట్ పట్ల మక్కువ స్పష్టంగా కనిపిస్తుంది , వారసత్వం , అభివృద్ధి పట్ల ఏసీఏ యొక్క నిబద్ధత నాలో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. హృదయపూర్వకంగా ఉద్దేశ్యంతో పోటీపడే జట్టును నిర్మించడానికి ఆటగాళ్ళు, సహాయక సిబ్బంది నాయకత్వంతో దగ్గరగా పనిచేయడానికి నేను ఎదురు చూస్తున్నాను అన్నారు

# కార్యకర్తలకు ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటుంది




- **ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

**విజయవాడ తూర్పు సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమాహన్ పేర్కొన్నారు.తూర్పు నియోజకవర్గ 21వ డివిజన్ కృష్ణలంక ఆర్చ్ రోడ్డు పాత పోలీస్ స్టేషన్రోడ్డులో నివాసం ఉండే తెలుగుదేశం పార్టీ కార్యకర్త విష్ణుభొట్ల సుబ్బరాయ శాస్త్రి బస్సు ప్రమాదంలో మరణించడంతో ఆయన భార్య శ్రీలక్ష్మికి తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన రూ.5లక్షల చెక్కును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా అందచేశారు. సుబ్బరాయ శాస్త్రికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో తెలుగుదేశం పార్టీ ప్రమాధ బీమా నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యానని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్న నిర్ణయం హార్వర్డ్ యూనివర్శిటీలో చదువుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దని తెలిపారు. కింది స్థాయి నుంచి పటిష్టంగా, ప్రజాస్వామ్యయుతంగా వ్యవహారించే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీయేనని గుర్తు చేశారు. అందువల్లనే నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో కోటి మంది సభ్యత్వం తీసుకుని రికార్డు సృష్టించారని వెల్లడించారు. కృష్ణలంకకు చెందిన విష్ణుభట్ల సుబ్బరాయ శర్మ బస్సు ఢీ కొని మరణించారని, అందువల్ల ఆయన కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు మంజూరు అయ్యాయని, ఆ డబ్బును ఆయన భార్య శ్రీలక్ష్మికి అందచేశామన్నారు. సుబ్బరాయశర్మ మరణం ఆయన కుటుంబానికి తీరనిలోటని, ఆయన కుటుంబానికి కొంత స్వాంతన చేకూర్చేందుకు ఈ భీమా సొమ్ము ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు గొరిపర్తి నామేశ్వరరావు, వేములపల్లి రంగారావు, కొర్ర అప్పన్న, కొల్లపల్లి గణేష్, వెన్న శంకర్, కేశనం శివ భన్నారాయణ, పుప్పాల సుబ్బారావు, పల్లపు రాజు, తాడువాయి సత్యనారాయణ, రాజమహంతి రమాదేవి వేములపల్లి భవానీ తదితరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ నోట స్థానికత మంత్రం విడ్డూరం

- **తమ్ముడితో బూడిద వ్యాపారం చేయించిన ఘనుడు జోగి.**
- **ఇబ్రహీంపట్నానికి వరదలు వస్తే పత్తా లేకుండా పోయిన వ్యక్తి జోగి.**
- **మైలవరం బిసి సెల్ అధికార ప్రతినిధి వేముల వెంకట కృష్ణ.**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్)** జోగి రమేష్ బూడిద గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉందని మైలవరం నియోజకవర్గం బిసి సెల్ అధికార ప్రతినిధి వేముల వెంకట కృష్ణ అన్నారు. జోగి రాష్ట్రానికి మంత్రిగా ఐదేళ్లు ఉండి, మైలవరంలో మాత్రం అధికారంలో లేనని చెప్పడం ప్రజలను మరో సారి మోసం చేయడమేనని ఆయన అన్నారు. తన తమ్ముడితో బూడిద వ్యాపారం చేయించి కోట్లాది రూపాయలు సంపాదించిన జోగి రమేష్ కు ఇప్పుడు స్థానికుడిని అనీ, ఇక్కడ ప్రజలు డాక్టర్ ఎన్టీటిపిఎస్ కాలుష్య కోరల్లో చిక్కుకున్నారనే విషయం తాను అధికారం కోల్పోయాక గుర్తుకు వచ్చిందని చెప్పడం మొసలి కన్నీరు కార్చిన చందంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నతం కాలం కారుకు సైరన్ వేసుకుని కుయ్ కుయ్ మంటూ రోడ్డు పైన దూసుకెళ్లిన ఆయనకు ఇబ్రహీంపట్నం మండల పరిదిలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలియకపోవడం ఒక ఎత్తు అయితే, తాను రాష్ట్రం మొత్తానికి మంత్రిగా ఉన్నానని , మైలవరం నియోజకవర్గంలో మాత్రం తాను అధికారంలో లేనని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. మరో పక్క గత ఏడాది ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ నివాసం పరిసరాలన్నీ వరదలతో ముంచెత్తడంతో స్థానిక ప్రజలు ఎన్నో కుటుంబాలు నిరాశ్రయులయ్యారనీ, ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముక్కూ, మొహం తెలియని ఎన్నో స్వచ్చంద సంస్థలు ముందుకు వచ్చి ఇబ్రహీంపట్నంలో నిరాశ్రయులైన ప్రజలకు తమ స్థాయికి తగిన విదంగా సాయం చేశారని అన్నారు. ఎక్కడో జిల్లాలు దాటుకుని మరీ ఇబ్రహీంపట్నం వచ్చి ఇక్కడి ప్రజల ఆకలి తీర్చిన మహానుబావులెందరో ఉన్నారన్నారు. కానీ తన ఇంటికి సమీపంలో వరదలో మునిగిన కుంటుంబాల వారిలో ఒక్కరికి అయినా జోగి రమేష్ ఒక గ్లాసు నీరు అయినా ఇచ్చారా ..? అని ప్రశ్నించారు. తనతో కలిసి పెరిగిన వారు, తనకు ఎంతో సుపరిచితులయిన వారు కళ్లముందే వరద నీటిలో ఇబ్బందులు పడుతుంటే జోగి స్పందించలేదనే విషయం మండలం మొత్తం తెలుసన్నారు. వసంత వెంకట కృష్ణ ప్రసాదు పుణ్యమా అని 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన జోగి రమేష్ మంత్రి అయ్యాక ఐదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో స్థానికులకు ఏమీ చేయకుండా ఇప్పుడు వచ్చి స్థానికుల కోసం అంటూ మీడియా సమావేశాలు ఏర్పాటు చేసినంత మాత్రాన జోగి మాయలో ఎవరూ పడడానికి సిద్దంగా లేరని అన్నారు.

# దేవినేని అవినాష్ విజయవాడ ఉత్సవాన్ని అడ్డుకుంటాననడం హాస్యాస్పదం

- **ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్**



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** విజయవాడ ఉత్సవాన్ని అడ్డుకుంటానని దేవినేని అవినాష్ విలేకరుల సమావేశంలో మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ అన్నారు. దసరా ఉత్సవాలకి వచ్చే ప్రజల కోసం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. విజయవాడ నగరంలో ఎక్కడ స్థలం దొరక నందున గొల్లపూడి గ్రామంలో ఈ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడానికి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తో పాటు ఎమ్మెల్యేలు, ఎన్టీఆర్ జిల్లా కూటమి ప్రజా ప్రతినిధులందరూ సమన్వయంగా ఏర్పాటు చేశారని వెల్లడించారు. దేవాదాయ శాఖ కింద ఉన్న భూమిలో ప్రస్తుతం కౌలుదారుల సహకారంతో లీజుకి తీసుకొని ఈ విజయవాడ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. గతంలో ఉన్న విజయవాడ ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకుల సహకారంతోనే ఈ విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వార్డు సభ్యుడిగా కూడా గెలవని వ్యక్తి ఎంపి పైన విమర్శలు చేయడం దారుణమన్నారు. విజయవాడ నగరాన్ని దోచుకోవడం, దాచుకున్నదానికి అంబాసిడర్ అవినాష్, ఒకే సహవాసం కింద ఉన్న పక్షులన్నీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గూటికి చేరి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని అవినాష్ ని విమర్శించారు.

# న్యూ రాజరాజేశ్వరిపేటలో అదుపు కాని అతిసార

- **ముగ్గురి మృతి, 500 మంది పైగా ఆసుపత్రి పాలు**
- **అతిసారకు ప్రభుత్వం, నగరపాలక సంస్థ బాధ్యత వహించాలి**
- **సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ బాబురావు**

**విజయవాడ సెంట్రల్ సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** విస్తృతంగా పర్యటించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, తదితర నేతలు విజయవాడ 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో బాబురావు, సిపిఎం సెంట్రల్ సిటీ నేతలు బి రమణ రావు, కే దుర్గారావు, ప్రవీణ్ తదితరులు విస్తృతంగా పర్యటించారు. వైద్య శిబిరాన్ని సందర్శించారు, రోగులను వైద్య కేంద్రాలకు తరలించారు. సిపిఎం నేతలు కార్యకర్తలు మరుగుదొడ్లు శుభ్రం చేశారు. పారిశుధ్యం, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి కాలుష్యం తదితర సమస్యలను గమనించి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేశారు. మున్సిపల్ మంత్రి నారాయణ కు, జాయింట్ కలెక్టర్ కు అతిసార తో వచ్చిన ఇబ్బందులను వివరించారు. అతిసారతో మృతి చెందిన నరసింహ భౌతికకాయాన్ని సందర్శించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో పాటు మంత్రి నారాయణను కలసి ప్రభుత్వంపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి తిరిగి ఇళ్లలోనే చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. మరికొందరిని ఆసుపత్రులకు తరలించారు. సిపిఎం కార్యకర్తలు విస్తృతంగా సేవలు అందించారు. ప్రజలకు భరోసా ఇచ్చి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఇప్పటికే అతిసార తో ముగ్గురు మరణించారు. 500 మంది పైగా ఆసుపత్రి పాలయ్యారు, వందలాది

మంది నివాసాల్లోనే చికిత్స పొందుతున్నారు వేలాది కుటుంబాలు అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గత కొద్దిరజులు ఉపాధి లేదు, వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్ ఆస్పత్రిలో కొందరు వైద్యం పొందుతున్నారు ప్రభుత్వం, అధికారులు ముందస్తు జాగ్రత్త పేరుతో అన్ని దుకాణాలు మూయించారు, అల్పాహారం, టీ కూడా ప్రజలకు అందుబాటులో లేదు కొన్నిచోట్ల కిరాణా సరుకులు, కూరగాయల అమ్మేదుకాణాలను మూయించటం గర్హనీయం, దీనితో ప్రజలకు ఆహారం కూడా దొరక ఇబ్బంది పడుతున్నారు రాజరాజేశ్వరి పేటకు రెండు వైపులా ఉన్న బార్లు మాత్రం బార్లా తెరిచి ఉంచారు, 24 గంటలు మద్యం సరఫరా చేస్తున్నారు టీ దుకాణాలు మూపించిన ప్రభుత్వం మద్యం షాపులను ఎలా నడిపిస్తోంది ? ఆర్ఎంపీ డాక్టర్ల ఆసుపత్రులను మూపించటంతో రోజువారి వైద్యం పొందే రోగులు ఇబ్బంది పడుతున్నారు. వారి వైద్య సేవలను పర్యవేక్షించవచ్చు, కానీ మూయించటం సరికాదన్నారు. అస్వస్థతకు గురైన వారికి ఉపాధి లేనందున వారికి ఆర్థిక సహాయం అందించాలిఅతి సార కారణాలను వెంటనే నిర్ధారించాలి. విచారణ జరపాలి, బాధ్యులను గుర్తించాలి, తగు చర్యలు తీసుకోవాలి ,మెరుగైన వైద్య సౌకర్యం అందించాలి. వైద్యులను, సిబ్బందిని పెంచాలి

ఈ ప్రాంతంలోని బార్లు, బ్రాందీ షాపులు మూసి వేయించాలి పారిశుధ్యం, మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి ఈ పర్యటనలో సిపిఎం నేతలు ఎం. బాబురావు, సిహెచ్ శ్రీనివాస్ ,వై సుబ్బారావు, నిజాముద్దీన్, పీర్ సాహెబ్, టి శ్రీనివాస్, ఎంవి రమణ, పతివాడ ప్రసాద్, మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ పని చేస్తున్నట్లా? నిద్రపోతున్నట్లా ?



మొదటి పేజీ తరువాయి.

**విజయవాడసెంట్రల్, సెప్టెంబర్ 13(మనంన్యూస్):** ఆదివాసీ బిడ్డలకు అక్షరజ్ఞానం అందించలేని కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలని ఏపీ కాంగ్రెస్ ఛీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఆమె ఎక్స్వేదిక ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ లో గిరిజన విద్యకు మహర్దశ, పెద్దపీట లాంటి ఆర్భాటాలు కేవలం మాటలకేనని, పెద్దపీట కాదు. ట్రైబల్ వెల్ఫేర్ పై మీరేసింది కత్తిపీట అని పేర్కొన్నారు. మంత్రులుగా మహర్దశ మీకు కానీ.. గిరిజన బిడ్డలకు కాదని, మూడు నెలలు దాటినా గిరిజన పాఠశాలలు తెరుచుకోలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని బడుల్లో కనీసం ఒక్క ఉపాధ్యాయుడు లేడంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా ? లేనట్లా ? అని ప్రశ్నించారు. విద్యాశాఖ పని చేస్తున్నట్లా? నిద్రపోతున్నట్లా ? అని ఉద్ఘాటించారు. గిరిపుత్రుల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందని, వెలుగుల పేరుతో గిరిజన విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపుతుందన్నారు. ఉపాధ్యాయులు లేక, చదువులు సాగక రాష్ట్రంలో గిరిజన విద్య కుంటుపడిందని, విద్యాశాఖ మంత్రి లోకేష్ ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. డీఎస్సీ నియామకాలు పూర్తయ్యే వరకు ఆదివాసీ బిడ్డలకు చదువులు దూరం చెయ్యడం తగదన్నారు. ఖాళీలను భర్తీ చేసే దాకా విద్యా వాలంటీర్లను నియమించి చదువులు సాగేలా చూడాలన్నారు. పాడేరు,అరకు ఏజెన్సీ ప్రాంతాల్లో దాదాపు 70 స్కూళ్ళలో ఇదే పరిస్థితి నెలకొందని, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఇంద్రకీలాద్రిపై దసరా శోభ



మొదటి పేజీ తరువాయి...

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ముస్తాబవుతోంది. ఇప్పటికే గణపతికి తొలిపూజలు చేసి అంకురార్పణ కూడా జరిగింది. ప్రతియేటా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఘనంగా నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది 11 రోజుల పాటు జరగనున్నాయి అనే విషయం తెలిసిందే. సెప్టెంబర్ 22వ తేదీన ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రులు అక్టోబరు 2వ తేదీతో ముగియనున్నాయి.

ఈ ఏడాది తిథి వృద్ధి చెందడంతో 2025 దసరా శరన్నవరాత్రులను 11 రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు. సాధారణంగా ప్రతి యేటా అమ్మవారికి 10 అలంకారాలు ఉంటాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 25వ తేదీన కొత్తగా అమ్మవారు కాత్యాయినీదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు.దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు అమ్మలగన్న అమ్మ కనక దుర్గమ్మ కొలువైన ఇంద్ర కీలాద్రి ముస్తాబవుతుంది. ప్రతి ఏడాదిలా నవ రాత్రి ఉత్సవాలు 9 రోజులు కాకుండా ఈ ఏడాది 11 రోజులపాటు దేవి నవరాత్రులు జరగనున్నాయి. తిథుల్లో మార్పులు కారణంగా ఈ ఏడాది 11 రోజులు దసరా ఉత్సవాలు అలాగే 11 అలంకారాల్లో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ వైదిక కమిటీ ప్రకటించింది.. ఈ 11 రోజులపాటు ఇంద్రకీలాద్రిపై 15 లక్షల మందికి పైగా భక్తులు దుర్గమ్మ వారిని దర్శించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వచ్చే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంచనా వేసి.. అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ వేస్తున్నారు. అవకాశం ఉన్నంతమేరా భక్తుల సౌకర్యాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసే పనిలో పడ్డారు.

దసరా ఉత్సవాల్లో ముఖ్యమైన రోజు మూలా నక్షత్రం. ఆరోజు అమ్మవారి పుట్టిన నక్షత్రం కావడంతో భక్తులు భారీ ఎత్తున దుర్గమ్మ దర్శనానికి వచ్చే అవకాశం ఉండడంతో ఆరోజు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. 29వ తేదీ మూలా నక్షత్రం కావడంతో అదేరోజు మూడున్నర నుంచి నాలుగున్నర మధ్య సీఎం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. అక్టోబర్ రెండో తేదీ 9:30కు పూర్ణాహుతితో ఇంద్రకీలాద్రిపై దేవీ నవరాత్రులు ముగియనున్నాయి. ఇక నవరాత్రులన్ని రోజులు సాయంత్రం పూట నగరోత్సవం ఉత్సవముత్తుల ఊరేగింపు వైభవ వేదంగా జరగనుంది. నవరాత్రుల ముగింపు రోజు సాయంత్రం కృష్ణానదిలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను హంస వాహన తెప్పోత్సవం పై ఊరేగించనున్నారు.

### అమ్మవారి 11 అలంకారాలు

- బాలాత్రిపురసుందరిదేవి అలంకారం
- గాయత్రి దేవి అలకారం
- అన్నపూర్ణ దేవి అలంకారం
- కాత్యాయినీ దేవి అలంకారం
- మహా లక్ష్మీదేవి అలంకారం
- లలిత త్రిపుర సుందరి దేవి అలంకారం
- మహా చండీదేవి అలంకారం
- మూలా నక్షత్రం రోజున శ్రీసరస్వతి దేవి అలంకారం
- దుర్గా దేవి అలంకారం
- మహిషాసురమర్ధిని దేవి అలంకారం
- విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం

# ఆపరేషన్ బుడమేరు పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం బుడమేరు

- ఆధునికరణకు నిధులు కేటాయింపు శూన్యం
- ముంపు నివారణ చర్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న సవతి తల్లి ప్రేమ
- నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆపరేషన్ బుడమేరు అమలు చేయాలని కోరుతూ 16వ తేదీన ధర్నా చౌక్ లో ధర్నాదోనేపూడి శంకర్

**విజయవాడ సెంట్రల్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** బుడమేరుకు వరద వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న ఈనాటి వరకు బుడమేరు వరద ముప్పు నివారణ చర్యలు అరకొరగా మంద కొండగా సాగుతున్నాయి అని దాసరి భవన్లో జరిగిన పాత్రికేయ సమావేశంలో దోనేపూడి శంకర్ మాట్లాడుతూనిన్న జరిగిన జలవనరుల శాఖ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు సాగునీటి కోసం పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం చకచకా పనులు సాగుతాయని 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపుల్లో ఎక్కడ కూడా బుడమేరు ప్రస్తావన లేకపోవడం గమనార్హం విచారకరం రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని సాగునీటిని తాగునీటిని ప్రజలకు అందజేయాలని కోరుతూ 9,000 కోట్ల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేటాయించడం జరిగింది ఈ కేటాయింపు లో బుడమేరు వరద ముంపునివారణ చర్యల పట్ల ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమ్ విచారకరం 167 కిలోమీటర్ల బుడమేరు ప్రవాహ వేగాన్ని క్రమబద్ధీకరించడానికి ఆధునీకరణకు కనీసమైన నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరం. కేవలం కొండపల్లి వద్ద గైడ్ వాల్ ను కట్టి రెగ్యులేటర్ వద్ద లాకులు రిపేరు వరకే పరిమితం చేశారు నిధుల నిధుల కొరత పేరుతో బుడమేరు ముంపు నివారణ చర్యలు చేపట్టలేదు తక్షణమేబుడమేరు అమలుకు 5000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము విజయవాడ దుఃఖ దయనిగా పేరుగాంచిన బుడమేరు నగరాన్ని ముంచివేసి సగభాగం అనగా 32 డివిజన్లు పూర్తిగా నీటిలో మునిగి పది రోజులపాటు ప్రజల నరకయాత్ర అనుభవించారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా పర్యవేక్షించి ఆపరేషన్ బుడమేరు ను అమలు చేస్తామని ప్రకటించార ఈనాటి వరకు ఆపరేషన్ బుడమేరు ప్రస్తావన లేకపోవడం ఆక్రమణ తొలగిస్తామని ప్రకటించకపోవడం ప్రభుత్వం డొల్లతనాన్ని తెలియజేస్తుంది రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులుసత్య కుమార్ యాదవ్ న్యూ ఆర్ ఆర్ పేట లో పర్యటిస్తూ బుడమేరు వరద నీటి వలనఅతిసారవ్యాధి ప్రబలిందని అభిప్రాయాన్ని వెలిబుచ్చటం రోగం ఒకటైతే చికిత్స మరోదిగా అన్నట్లుగా ఉంది తాడి చెట్టు ఎందుకు ఎక్కవురాఅంటే దూడ గడ్డి కోసం అన్న చందంగా ఉంది బుడమేరు వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టకుండా కార్యాచరణ ప్రకటించకుండా నిధులు కేటాయించకుండా ఆపరేషన్ బుడమేరుఅమలు చేస్తామని ప్రకటించటం నిధులు కేటాయింపులు లేకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరి కనపడుతుంది ఈ నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఆగస్టు 16 సెప్టెంబర్ 16వ తేదీన జరిగే మూడు జిల్లాల బాధితుల ధర్నాను జయప్రదం చేయవలసిందిగా ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ కోరారు. కృష్ణాజిల్లా సిపిఐ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని శిథిల నగరంగా మారుస్తున్నారని నగరాన్ని గ్రేటర్ విజయవాడ గా అభివృద్ధి చేసిఅభివృద్ధి పథంలో పురోగమించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కృష్ణ జిల్లాలోఏ ఒక్క గండి కూడా పూడ్చలేదని కేవలం మాటలతో కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వ వైఖరినిదుయ్యబట్టారు విజయవాడ నగర సిపిఐకార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ సంవత్సర కాలం గడిచిన బుడమేరు నగరాన్ని అతలాకుతలం చేసిన ఈనాటి వరకు విజయవాడ నగరంలో ఆక్రమణ తొలగించే కార్యక్రమం కానీ భుడమేరు ముంపు నివారణ చర్యలు చేపట్టడం గానీ ప్రభుత్వం చేపట్టలేదని పత్రికా ప్రకటనలతోకాలయాపన చేస్తున్నారని ప్రజలు ఇప్పటికీ బుడమేరు ప్రమాదం పొంచి ఉండటం పట్ల భయపడుతున్నారని తక్షణమే ఆక్రమణలు పూడికలు తొలగించి బుడమేరు సామర్థ్యాన్ని పెంచి ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని 16వ తేదీన జరిగే ధర్నాలో బాధితులంతా పాల్గొవాలని కోరారు ఈ పాత్రికేయ సమావేశంలో విజయవాడ నగర పార్టీ సహాయ కార్యదర్శి లంక దుర్గారావు ఎన్టీఆర్ జిల్లా యువజన సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి లంక గోవిందరాజులు విజయవాడ నగరపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు




## న్యూ రాజరాజేశ్వరి పేట 57 డివిజన్ ఎన్టీఆర్ నగర్ డయేరియా వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివద్ధి చైర్మన్ ఎరుబోతు రమణారావు

**విజయవాడ సెంట్రల్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో గల 57వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ న్యూ రాజరాజేశ్వరీ పేట నందు డయేరియా వల్ల వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య సమాచారం పై ఎప్పటికప్పుడు ప్రభుత్వ యంత్రాంగానికి పత్రికల వారికి సమాచారం అందిస్తూ ,మంచినీటి ట్యాంకర్లు ద్వారా ప్రజలకు త్రాగునీరు అందచేస్తున్న ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎరుబోతు రమణారావు

